ఆవేళ మూరు రథయాత్ర.

మండావారి చిన్నగాణ్ణి, బొంతావారి బొట్టిణ్ణి. పైడితల్లినీ పోగు చెయ్యాలి. నలుగురు రాక్షసులనీ వెంటపెట్టుకొని యాత్రకెళ్లాలి. పరుగెట్టేడు బొండాలవారింటికి. వాళ్ళ బొట్టెడు లేడు. పరిగెట్టేడు మండావారింటికి. వాళ్ళపిల్లడూ లేడు. వాళ్ళంతా తన్ని మోసంచేసి రెండింటికే వెళ్ళిపోయూరు. దగాకోర్లు.

పోనీ, బతికాడు. వాళ్ళతో ఇసకగెడ్డల్లో గెంతడం, మచ్చకొండెక్కడం, అల్లరీ తప్పిపోయాయి. వాళ్ళంతా బికారీలు. తనో? ఆరుకానులున్నాయి. ఐశ్వర్యవంతుడు. వాళ్ళనాన్న మురిపించి మురిపించి ఎలాగైతేనేం కాణీ ఇచ్చాడు. అమ్మ అడగ్గానే పారేసింది అర్ధణా. అది తాతయ్య చూచి ఒక్కకాణీయే ఇచ్చి 'చాల్లే' అనేశాడు. పారవలసిన చోట పెద్దపాచిక పారిందికాదు. అమ్మమ్మ రహస్యంగా పిలిచి మరీ ఇచ్చింది అర్ధణా. అమ్మమ్మ దగ్గర ఏ ఆవకాయ గూనలవారో ఎవరికీ తెలియకుండా డబ్బు ఉంటుంది. ఇంట్లో బియ్యం అవీ దొంగచాటుని అమ్మి ఏకాశినాడు కొబ్బరికాయలు కొని దేవాలయంలో అభిషేకం చేయిస్తుంది.

కాణీ రంకులరాట్నం, కాణీ పకోడీలు, అర్ధణా కిర్రుచక్రం తప్పవు. అక్కడికి కెంతున్నాది? అర్ధణా. బొమ్మలలాటరీ వెయ్యొచ్చు. నెమిలిమీద కాస్తే, మూడునెమళ్ళు వస్తే, రెండు కానులకీ ఆరుకానులొస్తాయి. అప్పుడో తోక తక్కువ తొంబై కొనుక్కోవొచ్చు.

పెద్ద వీధిని పడి వేలకొద్దీ జనం బయల్దేరారు. పల్లెటూరివాళ్ళు మందలు మందలుగా వెళ్తున్నారు. తోవ తప్పిపోకుండా ఒకరిచేతుల్నొకరు పట్టుకున్నారు. వెర్రివాళ్ళు! దాసన్నపేటలో తోవ తప్పిపోవడం ఏమిటి? అబ్బాయికన్ని వీధులూ తెలుసు. తెలియని చిక్కు వీధుల మధ్యనుండి వెళుతూ ఉంటేనే సరదా. చిన్న చిన్న వీధులన్నీ ఆఖరికి తెలిసిన పెద్ద వీధులకి తేలుతూనే ఉంటాయి. అబ్బాయికి పట్నాల్లో వీధుల రహస్యం బోధపడింది.

వో తాతగారు చక్రాల కుర్చీమీద మనవణ్ణి యీడ్చుకొంటూ వొస్తున్నాడు. మనమణ్ణి చూచుకొంటూ తాత మొహం పొంగిపోయింది. మనమడు

'ఓరీ వెధవా! అందుకా అలా పుల్తూవుల్తూ చూస్తున్నావు? పట్టున పదేళ్ళు లేవు! కలికాలం వెధవా!' అన్నాది అత్తగారు.

'నువ్వెవరబ్బాయివి' అనడిగాడు మామగారు.

'మేము బాగా డబ్బున్నవాళ్ళం. మా తాతయ్యకి రెండువేలొస్తాయి'

'అయితే నీకెప్పుడు పెళ్ళిచెయ్యమన్నావు?'

'ఏమో మా తాత నడగండి' నిజమే అనుకొన్నాడు. తిట్లుతిన్నా పెళ్ళాం దొరికిందనుకున్నాడు. వాళ్ళకేం! బోలెడంత డబ్బున్నాది. ఎగిరి గెంతేసి ఎవరుపడితే వాళ్ళు తనకి కట్నాలూ, కానుకలూ ఇచ్చి పిల్లని తన కాళ్ళమీద పడేస్తారని వాళ్ళమ్మమ్మ చాలాసార్లు చెప్పింది.

'పో వెర్రివెధవా!' అన్న మామగారి ఆఖరి కసురుతో వెనక్కి వెనక్కి చూస్తూ, తాయారు మొహం జ్ఞాపకం బాగా ఉంచుకొని వెళ్ళిపోయాడు. వాళ్ళమ్మమ్మతో చెప్పితే తనకి తాయారుని తప్పకుండా పెళ్ళి చేస్తుంది. తెల్లటి పిల్ల అయితే కట్నాలైనా అడక్కుండా చేసుకొందామని అమ్మమ్మ చాలసార్లు చెప్పింది.

రథయాత్ర ఫెళ్ళున విరిగిపడి సముద్రంలా పొంగిపోతోంది. జనం తిరగబడి కెరటాల్లా ముందుకి కొట్టుకొస్తూ వెనక్కి వెళుతున్నారు. తోరణాల్తో, అరటిచెట్లతో, అలంకరణాలతో శ్రీ జగన్నాధస్వామి రథం ముందుకి కలకలల్లాడుతూ జేగంటతో వొస్తూన్నాది.

అబ్బాయి ఆకారును లైశ్వర్యంతో తీర్థం లోపలకెళ్ళాడు. పెద్దవాళ్ల కాళ్ళల్లోంచి సందుచేసుకుని దూరుతూ ముందుకుసాగాడు. ఆ కాళ్ళ సందుల్లోంచి, రథయాత్ర హోరులోంచి తాయారు మొహం కనబడుతున్నాది. అబ్బాయి మహాజనసముదాయంలో కలిసిపోయాడు. జనానికపతల రంకుల రాట్నాలు రంయ్యని తిరుగుతున్నాయి.